ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 28.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వంలోని దృఢమైన విధానాలు, కార్యక్రమాల వల్ల దేశంలో వ్యవసాయ ఉత్పత్తి వేగంగా పెరిగిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. దేశంలో విమానాల తయారీ ఈకో సిస్టంను అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.

3. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఈ ఉదయం జరిగిన విమాన ప్రమాద ఘటనలో మృతి చెందారు.

**4.** గిరిజన కుంభమేళాగా పిలుచుకునే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర ఈరోజు ఘనంగా ప్రారంభమైంది.

**PREZ PARL ADDRESS EARLY:**

ప్రభుత్వంలోని దృఢమైన విధానాలు , కార్యక్రమాల వల్ల దేశంలో వ్యవసాయ ఉత్పత్తి వేగంగా పెరిగిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. బడ్జెట్ సమావేశాల తొలి రోజున పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ముర్ము ... వంట నూనెలు , నూనెగింజలు పప్పుధాన్యాలపై జాతీయ మిషన్ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఈ రంగాల్లో దేశం స్వావలంబన దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

**బైట్ … ATAMNIRBHAR-BHARAT**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. రేపు ఆర్థిక సర్వేను సభలో ప్రవేశపెడతారు. కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడతారు.

NSD

**వింగ్స్ ఇండియా ప్రారంభం**

దేశంలో విమానాల తయారీ ఈకో సిస్టంను అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్ మోహన్ నాయుడు అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లో వింగ్స్ ఇండియా 2026ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలు సామాన్య ప్రజలు కూడా విమాన ప్రయాణం చేయడానికి వీలు కల్పించాయని పేర్కొన్నారు. దేశంలో దాదాపు 350 విమానాశ్రయాలను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని , స్వదేశీ తయారీని సులభతరం చేయడానికి కృషి చేస్తోందని ఆయన అన్నారు. దేశీయంగా విమానాలను తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని కూడా ఆయన ప్రస్తావించారు. ఆదానీ ఏరోస్పేస్, బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రేయర్ సంస్థల మధ్య ఇటీవల కుదిరిన కీలక ఒప్పందం పౌర విమానయాన చరిత్రలో ముఖ్యమైనదని మంత్రి చెప్పారు.

**బైట్ – రామ్మోహన్ నాయుడు**

ఎంఎస్ఎం

**అజిత్ పవార్**

ఈ ఉదయం పూణే జిల్లాలోని బారామతి విమానాశ్రయం సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణించారు. ఈ ప్రమాదంలో మొత్తం ఆరుగురు మరణించారని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తెలిపింది. జిల్లా పరిషత్, పంచాయతీ సమితి ఎన్నికలకు సంబంధించి బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగించడానికి అజిత్ పవార్ ముంబై నుండి బారామతికి ప్రయాణిస్తున్న సమయంలో..

బారామతి విమానాశ్రయంలో విమానం ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఆ విమానంలో అజిత్ పవార్, ఇద్దరు భద్రతా సిబ్బంది, ఇద్దరు పైలట్లు ఉన్నారు. ప్రమాదంలో ప్రయాణీకులలో ఎవరూ బయటపడలేదని విమానయాన అధికారులు తెలిపారు.

ఎన్ఎస్డీ

**ఎలక్షన్స్ పోలీస్**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోసం పోలీసు శాఖ పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేసింది. దాదాపు 25 వేల మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నారు. 1,302 అత్యంత సున్నిత , 1,926 సున్నిత ప్రాంతాలను గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. డీజీపీ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేశామని శాంతిభద్రతల అదనపు డీజీ మహేశ్ భగవత్ తెలిపారు.

డెస్క్

**పొన్నం ప్రభాకర్**

కొత్త జిల్లాల ఏర్పాటు శాస్త్రీయంగా జరగలేదని.. సాంకేతికంగా ఇబ్బందులు ఉన్నాయని , జిల్లాల తొలగింపు ఉండదని , రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. నిన్న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ...

**బైట్ పొన్నం ప్రభాకర్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మంలో ఐదు వందల కోట్ల రూపాయల  విలువైన  అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈరోజు పలు డివిజన్లలో సిసి  రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ...

**బైట్... తుమ్మల నాగేశ్వరరావు**

**పీటీసీ – ఖమ్మం**

**మేడారం జాతర**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర   కోసం రాష్ట్ర ప్రభుత్వం సకల ఏర్పాట్లు పూర్తి చేసింది. జాతర సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు మొదలైన సమ్మక్క జాతరపై మా కరస్పాండెంట్ ప్రతాప్ మరిన్ని వివరాలు అందిస్తారు.
వాయిస్ కాస్ట్...

పిటిసి, ములుగు

**రేవంత్**

ప్రపంచంలోనే అతిపెద్ద జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం మహా జాతరను వైభవంగా జరుపుకోవాలని ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మ గౌరవానికి ప్రతీకలుగా కొలిచే మేడారం సమ్మక్క   ,  సారలమ్మ జాతర సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. జాతర ఏర్పాట్లపై అవసరమైన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఫోన్‌లో ఆదేశించారు.

డెస్క్

**వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి**

మేడారం జాతరకు వెళ్లే భక్తులకు చైల్డ్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్ బ్యాండ్ లు భద్రత కల్పిస్తాయని వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత అన్నారు. పిల్లలు   ,  వృద్ధులు, మతిస్థిమితం లేని వారు తప్పిపోకుండా జాతరకు వెళ్లే వారికి బస్టాండ్లు   ,  రైల్వే స్టేషన్ల వద్ద

జియో ట్యాగింగ్ చేస్తున్నామని ఆమె తెలిపారు. ప్రైవేట్ వాహనాల్లో వెళ్లే భక్తులు కూడా వారి పిల్లలకు ట్రాకింగ్ ట్యాగ్ వేయించుకోవాలని సూచించారు.

పిటిసి, వరంగల్

**బీజేపీ రెడీ**

'సేవ్ తెలంగాణ... ఓట్ తెలంగాణ ' నినాదంతో మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయాలని భారతీయ జనతాపార్టీ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు , మున్సిపాలిటీల్లో పోటీ చేయాలని , కనీసం మున్సిపల్ ఐదు కార్పొరేషన్లు , సగం మున్సిపాలిటీలలో విజయం సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. పట్టణాలు , నగరాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాధ్యమవుతుందన్న విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు సూచించారు. నిన్న రాత్రి శంషాబాద్‌లో జరిగిన సమావేశంలో ఈమేరకు దిశానిర్దేశం చేశారు.

జీఎస్

**గణన**

పెద్ద పులుల గణన సర్వే రాష్ట్రంలో విజయవంతంగా ముగిసిందని అటవీశాఖ తెలియజేసింది. ఈనెల 19 నుంచి 25వ తేదీ వరకు ఆరు రోజులపాటు శాస్త్రీయ పద్ధతుల్లో ఈ సర్వే చేపట్టామని వెల్లడించారు. సమ్మక్క-సారలమ్మ జాతర నేపథ్యంలో ములుగు జిల్లాను మినహాయించి, 32 జిల్లాల్లోని అన్ని అటవీ బీట్‌లలో సర్వే పూర్తయ్యిందని అధికారులు తెలిపారు. ప్రాథమిక గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పులులు , ఇతర మాంసాహార జంతువుల ఉనికికి సంబంధించి 994 ఆధారాలు లభించాయి. అలాగే 552 శాకాహార జంతువులకు సంబంధించిన ఆధారాలను అధికారులు గుర్తించారు.

డెస్క్